

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

సోమవారం

22 సెప్టెంబర్ 2025 పేజీలు : 08


- వైద్యుడి నిర్లక్ష్యంపై కుటుంబ సభ్యుల తీవ్ర ఆగ్రహం
- బాధితులు, పోలీసుల మధ్య తీవ్ర వాగ్వివాదం
- న్యాయం చేయాలంటూ బైఠాయించిన బాధితులు
- ఉదయగిరి వైద్యశాలలో ఉద్రిక్త పరిస్థితులు



## కాన్పు కోసం వస్తే.. పసిబిడ్డ ప్రాణాలు తీశాడు



"ఉదయగిరి సామాజిక ఆరోగ్య కేంద్రానికి కాన్పు కోసం వస్తే వైద్యుడు నిర్లక్ష్యంగా వ్యవహరించి పసికందు ప్రాణాలు తీశాడని కుటుంబ సభ్యులు, బంధువులు వైద్యశాల వద్ద తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళన దిగిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది."

ఉదయగిరి, మేజర్‌న్యూస్ :

సీతారామపురం మండలం బసినేనిపల్లి ఏసీనగర్ కాలనీకి చెందిన ముల్లపాటి మంజుల, వైఎస్ఆర్ జిల్లా బద్వేలుకు చెందిన గొడుగునూరి చంద్రశేఖర్‌కు ఏడాది క్రితం వివాహమైంది. మంజుల గర్భదాల్చడంతో తల్లి సునీత 20 రోజుల క్రితం బద్వేల్ నుంచి బసినేనిపల్లికి తీసుకొచ్చింది. ఈ తరుణంలో శనివారం ఆమెకు నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులతో కలిసి 108 వాహనంలో తొలి కాన్పు కోసం ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. గైనకాలిజస్టు వైద్యుడు ఠాగూర్ ఆమెకు పరీక్షలు నిర్వహించారు. సమయం పడుతుందని, సాధారణ కాన్పు చేస్తానని కుటుంబ సభ్యులకు తెలిపాడు. ఇబ్బందికరంగా ఉంటే తాము ఎక్కడికైనా వెళతాం.. రెఫర్ చేయడంటూ కుటుంబ సభ్యులు వైద్యున్ని అడిగారు. దీంతో ఆయన అవసరం లేదని, తానే కాన్పు చేస్తానని వారికి భరోసా ఇచ్చారు. ఈ తరుణంలో అర్ధరాత్రి సమయంలో మంజులకు నొప్పులు అధికమై ఉమ్మనీరు బయటకు రావడంతో సిబ్బంది కాన్పు కోసం గదిలోకి -మిగతా 2లో


# శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానము
దుర్గామిట్ట, నెల్లూరు



51వ శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవ ఆహ్వానము

తేది 22-9-2025 సోమవారం నుండి
తేది 2-10-2025 గురువారం వరకు

తేది 22-9-2025 సోమవారం నుండి తేది 2-10-2025 గురువారం వరకు
ఆగమ శాస్త్రప్రకారము నిర్వహించబడును.
శ్రీదేవి శరన్నవరాత్రోత్సవ పూజలలో అశేష భక్త జనావళి పాల్గొని
శ్రీ అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించి
శ్రీ అమ్మవారి కరుణాకటాక్షములను పాత్రులు కావలసినదిగా కోరుచున్నాము.

తేది 02-10-2025 గురువారం వేకువఝామున 4.00గం॥ లకు
మహాభిషేకము

| | | |
|---|---|---|
| 22-9-2025 | సోమవారము | శ్రీ చండీ అలంకారము |
| 23-9-2025 | మంగళవారము | శ్రీ భవాని అలంకారము |
| 24-9-2025 | బుధవారము | శ్రీ గాయత్రి అలంకారము |
| 25-9-2025 | గురువారము | శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారము |
| 26-9-2025 | శుక్రవారము | శ్రీ మహాలక్ష్మి అలంకారము |
| 27-9-2025 | శనివారము | శ్రీ గజలక్ష్మి అలంకారము |
| 28-9-2025 | ఆదివారము | శ్రీ కాళికా అలంకారము |
| 29-9-2025 | సోమవారము | శ్రీ సరస్వతి అలంకారము |
| 30-9-2025 | మంగళవారము | శ్రీ దుర్గా అలంకారము |
| 1-10-2025 | బుధవారము | శ్రీమహిషాసుర మర్థిని అలంకారము |
| 2-10-2025 | గురువారము | శ్రీరాజరాజేశ్వరి అలంకారము |

కోవూరు జనార్థన్ రెడ్డి
సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి


## నేటి నుండి శరన్నవరాత్రులు ప్రారంభం 08 పేజీలో

- మర్రిపాడులో గోమాతలకు ఉచ్చులు
- రాత్రుళ్ళు పేలుతున్న తుపాకీ తూటాలు
- యదేచ్ఛగా తరలుతున్న గోమాంసం
- భయాందోళనలో ప్రజలు
- పట్టించుకోని అధికారులు

సమాజంలో గోవులకు అత్యంత ప్రాధాన్యత కలిగి ఉంది. ఇంటి గుమ్మంలోకి కానీ.. దుకాణాల వద్దకు వచ్చిన గోమాతలకు హిందూ సాంప్రదాయ ప్రకారం పూజించే పద్ధతి ఆనవాయితీ. అలాంటి తరుణంలో అంత పవిత్రమైన గోమాతలకు ఉచ్చులు బిగించి తుపాకీ తూటాలతో కాలుస్తూ.. యదేచ్ఛగా మాంసాన్ని విక్రయిస్తున్న ఉదంతం విచిత్రమైంది. ఆ తుపాకీ తూటాలకు పలు గ్రామాల ప్రజలు భయాందోళన చెందుతుండగా.. మరి కొంతమంది ఇదెక్కడి న్యాయం ? అని ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులకు తెలిసినప్పటికీ పట్టించుకున్న దాఖలాలు కరువయ్యాయి. ఈ పరిస్థితి జిల్లా సరిహద్దు ప్రాంతమైన మర్రిపాడు మండలంలో నిత్యం జరుగుతున్న గోవుల వధ. వివరాల్లోకి వెళితే..



## గో వధ

మర్రిపాడు, మేజర్‌న్యూస్ :

నెల్లూరు జిల్లాలోని మర్రిపాడు మండలం అటవీ ప్రాంతానికి పెట్టింది పేరు. సరిహద్దు ప్రాంతం కావడంతో విస్తారంగా వెలుగొండ అడవులు ఉన్నాయి. ఈ తరుణంలో వన్యప్రాణులు ఎక్కువగా సంచరిస్తూ ఉండటమే కాక అడవి ఆవులు కూడా ఉంటాయి. ఈ తరుణంలో జాతీయ రహదారికి ఆనుకొని ఉన్నటువంటి గ్రామాల్లోకి ఆ అడవి ఆవులు దాహార్తి కోసం నిత్యం తిరుగుతూ దర్శనమిస్తుంటాయి. దీనిని ఆసరా చేసుకున్న -మిగతా 2లో

కూటమి ప్రభుత్వానిది

## డైవర్షన్ పాలిటిక్స్

ఎమ్మెల్సీ పర్వత రెడ్డి విమర్శ




నెల్లూరు, మేజర్‌న్యూస్ :

వైసీపీ నేతల అక్రమ అరెస్ట్‌లతో కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతుందని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి విమర్శించారు. శనివారం రాత్రి మాజీ డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు అక్రమ అరెస్టు విషయం తెలుసుకొని వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్.. వైఎస్ఆర్‌సీపీ నాయకులతో కలిసి -మిగతా 2లో

# కాకతీయ కీర్తి పురస్కారం అందుకున్న నెల్లూరు నందకిషోర్ రెడ్డి

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి వారి విశ్వ కళావైభవం అంతర్జాతీయ 1,113 సాంస్కృతిక మహోత్సవాలు తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత, విశ్వ కళా విరాట్ డాక్టర్ శాంతికృష్ణ ఆచార్య అధ్యక్షతన జరిగిన ఈ మహోత్సవాలలో తెలంగాణ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, తెలంగాణ తొలి శాసన సభాపతి, ప్రస్తుత శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ మహోత్సవాలలో దక్షిణ భారతదేశంలో సుమారు 5 వేలకు పైగా దేవాలయాల సంరక్షణలపై పరిశోధన చేసిన నెల్లూరు వాసి కె.నందకిషోర్ రెడ్డికి కాకతీయ కీర్తిసేవా పురస్కారాన్ని అతిథుల చేతుల మీదుగా అందించారు. భారతీయ సనాత న సంస్కృతిపై అనేక పరిశోధనలు చేసి ప్రపంచ దేశాలకు భారతీయ సంస్కృతి విలువలు తెలియ జేసిన నందకిషోర్ రెడ్డి అభినందనీయుడని అతిధులు కొనియాడారు. కాకతీయ కీర్తిసేవా పురస్కారాన్ని పొందడం తనకు ఎంతో ఆనం దంగా ఉందని నందకిషోర్ రెడ్డి అన్నారు. నందకిషోర్ రెడ్డికి పురస్కారం దక్కడం ఆంధ్ర రాష్ట్రానికే గర్వకారణం అని నెల్లూరు వాసులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



## కాన్పు కోసం వస్తే.. పసిబిడ్డ ప్రాణం తీశాడు



(మొదటి పేజీ తరువాయి)

తీసుకెళ్లారు. వైద్యశాలలోనే ఓ గదిలో ఉన్న వైద్యునికి సమాచారం ఇచ్చేందుకు వారు ప్రయత్నించగా ఆయన స్పందించలేదు. దీంతో సిబ్బందే ఆమెకు కాన్పు చేయడంతో మగబిడ్డకు జన్మనిచ్చింది. పుట్టిన బిడ్డ శ్వాస తీసుకోవడం ఇబ్బందికరంగా ఉండడంతో వైద్యశాలలో పని చేసే శానిటరీ వర్కర్ డాక్టర్ గది వద్దకు వెళ్లి తలుపులు కొట్టగా కొంత సమయం తరువాత వైద్యుడు వచ్చి బిడ్డను పరీక్షించి సీపీఆర్ చేశాడు. అయినా ఫలితం లేకపోవడంతో కుటుంబ సభ్యులను పిలిచి మెరుగైన వైద్యం కోసం నెల్లూరు తరలించాలని సూచించాడు. 108 వాహనానికి సమాచారం అందించడంతో వారు వైద్యశాల వద్దకు చేరుకున్నారు. అనంతరం బిడ్డను పరీక్షించగా, అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. దీంతో కుటుంబ సభ్యులు వైద్యుడి నిర్లక్ష్యంతోనే బిడ్డ చనిపోయాడంటూ తీవ్ర వాగ్వివాదనకు దిగి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి వైద్యశాలకు చేరుకుని వివరాలు సేకరించారు.

## మాదక ద్రవ్య నిషేదంపై అవగాహన ర్యాలీ

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా యువమోర్చా నెల్లూరు జిల్లా అధ్యక్షుడు గుత్తా అశోక్ నాయుడు ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 8 గంటలకు గాంధీ బొమ్మ సెంటర్ నుండి వీఆర్సీ సెంటర్ వరకు మాదకద్రవ్యాల కలిగే నష్టాలను తెలియచేస్తూ.. మాదకద్రవ్య నిషేదంపై అవగాహన ర్యాలీ నిర్వహించనున్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ, పోలీసు అధికారులు, పార్టీ పెద్దలు ముఖ్య అతిథిలుగా పాల్గొంటారు. కావున యువ మోర్చా నాయకులు, కార్యకర్తలు, వివిధ మోర్చాల నాయకులు, వివిధ మండల అధ్యక్షులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని మాదకద్రవ్య వినియోగంపై యువ మోర్చా చేస్తున్న ఈ బృహత్తర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# గో వ్యధ !



(మొదటి పేజీ తరువాయి)

కొంతమంది వాటికి ఉచ్చులు బిగిస్తూ వాటిని లొంగదీసుకుని మాంసాన్ని తరలిస్తున్నారు. ఒకవేళ ఉచ్చులకు లొంగకుంటే తుపాకి తూటాలతో కాలుస్తూ హరిస్తున్నారు.

**భయాందోళనలో ప్రజలు..**

నెల్లూరు – ముంబై జాతీయ రహదారిపై అడవి ఆవులు ఎక్కువ భాగం మర్రిపాడు మండలంలో తిరుగుతుంటాయి. సమీపంలోని పొలాల్లో మేతమేసి సేద తీరుతుంటాయి. ఈ తరుణంలో కొంతమంది దుండగులు వాటిని ఆదాయం కోసం రాత్రి వేళల్లో చంపేస్తున్నారు. ప్రధానంగా అల్లంపాడు, పడమటినాయుడుపల్లి, చుంచులూరు గ్రామాల వద్ద ఈ తంతు నిత్యం జరుగుతున్న అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఉచ్చులకు లేక తుపాకీ తూటాలకు ఆవులు బలి అయిన వెంటనే అక్కడే గొంతు నులిమి చంపడం లేక అలల్ చేయడమో చేసి మాంసాన్ని సమీపంలోనే ఉదయగిరి ప్రాంతానికి తరలిస్తున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు కళ్ళకు కట్టినట్లు చెబుతున్నారు. ప్రధానంగా ఈ పనిని అనంతసాగరం మండలంకు చెందిన వ్యక్తులు చేస్తున్నట్లు సమాచారం. అందుకు సంబంధించి ఆయా గ్రామాల్లోని కొంతమంది వ్యక్తులు కూడా సహకరిస్తున్నట్లు తెలుస్తోంది. అందువల్ల ఈ గోవధను నివారించాలని మండల ప్రజలు కోరుతున్నారు. అయితే ఈ సమాచారాన్ని అధికారులకు చేరవేసినప్పటికీ పట్టించుకోకపోవడంతో దుండగులు రాత్రివేళల్లో ప్రత్యేక వాహనాల్లో మాంసాన్ని విక్రయిస్తున్నారు.







# కూటమి ప్రభుత్వానిది డైవర్షన్ పాలిటిక్స్

(మొదటి పేజీ తరువాయి)

నెల్లూరు రూరల్ పోలీస్ స్టేషన్‌కు ఆదివారం చేరుకుని వీరి చలపతిరావు అక్రమ అరెస్టుకు సంబంధించి కేసు విషయాలను పోలీసులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ.. తప్పుడు కేసులు నమోదు చేసి వైఎస్ఆర్‌సీపీ నేతలను అక్రమ అరెస్టులు చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. అనంతరం పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి వైఎస్ఆర్‌సీపీ నేతలపై అక్రమ కేసులు బనాయించడమే పనిగా పెట్టుకుందన్నారు. డీసీఎంఎస్ చైర్మన్‌గా పని చేసిన వీరి చలపతిరావును అక్రమ అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. అత్యంత కఠిన సెక్షన్లు నమోదు చేసి చలపతిరావుపై కేసులు బనాయించడం చూస్తుంటే.. వైసీపీపై కూటమి ప్రభుత్వ కక్ష సాధింపు ధోరణికి నిదర్శనమన్నారు. రాష్ట్రమంతా ఒక తీరులో నడుస్తుంటే.. నెల్లూరు జిల్లాలో మరో తీరుగా వైఎస్ఆర్‌సీపీ నేతలపై దౌర్జన్యాలు, అక్రమ కేసులు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయన్నారు. జిల్లాలో ఇంకో సమస్య ఏమీ లేదన్నట్లుగా పోలీసులు కూడా కూటమి నేతల కనుసన్నల్లో పనిచేస్తూ.. అక్రమ అరెస్టులు చేస్తున్న తీరును కూడా ప్రజలు గమనిస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడు అనుసరిస్తున్న విధానాలతో ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన అట్టర్ ఫ్లాప్ అయిందన్నారు. మరోపక్క రాష్ట్రంలో నూతన మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటు సంస్థలకు ధారాదత్తం చేయడాన్ని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు.



స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి మన రాష్ట్రంలో కేవలం 11 మెడికల్ కళాశాలలు మాత్రమే ఉంటే.. జగన్మోహన్ రెడ్డి 17 కొత్త మెడికల్ కళాశాలను తీసుకువచ్చి వైద్య విద్యను పేద విద్యార్థులకు చేరువ చేయాలని సంకల్పించారని తెలిపారు. చంద్రబాబు నాయుడు ఇప్పటి వరకు ఒక్క కొత్త మెడికల్ కళాశాలను కూడా తీసుకురాక పోగా, జగన్మోహన్‌రెడ్డి తీసుకువచ్చిన మెడికల్ కళాశాలలను చంద్రబాబు నాయుడు వారి అనుచరుల చేతిలో పెట్టి వైద్య విద్యతో వ్యాపారం చేస్తున్నారని మండిపడ్డారు. వీటన్నిటినీ వైఎస్ఆర్సిపి ప్రశ్నిస్తుందనే నెపంతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ.. వైఎస్ఆర్సిపి నేతలపై లిక్కర్ కేసు, మైనింగ్ కేసు అంటూ అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని మండిపడ్డారు. వీరి చలపతిరావుపై పెట్టిన కేసు చూస్తే ఎప్పుడో రెండున్నర సంవత్సరాల కిందట ఎవరో ఇంటిపై గొడవ చేశారని, దానిని వీరి చలపతిరావుకు అంటగట్టి కేసు నమోదు చేయడం దుర్మార్గమన్నారు. అక్రమ కేసుల విషయంలో కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అత్యంత దుర్మార్గమన్నారు. ఏప్పుడో రెండేళ్లు, నాలుగేళ్లు ఆరేళ్ల కిందట జరిగిన కేసులు తీసుకువచ్చి ఈరోజు ఆ కేసులకు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేస్తూ బెయిల్‌కు అవకాశం లేని సెక్షన్లు నమోదు చేసి వైఎస్ఆర్సిపి నేతలను జైల్లో పెట్టడం అందరం చూస్తున్నామన్నారు. ప్రభుత్వం ఈ విధంగా వ్యవహరిస్తున్న తీరును మనం ఎప్పుడు ఎక్కడ ప్రజాస్వామ్యంలో చూడలేదన్నారు. ఇంకొన్ని కేసుల్లో పీటీ వారెంట్లు జారీ చేసి వైఎస్ఆర్సిపి నేతలను నెలలపాటు అక్రమంగా జైల్లో ఉంచాలనే ఆలోచన చేస్తుండడం దుర్మార్గమన్నారు. కూటమి ప్రభుత్వానికి ఒకటే చెబుతున్నామని.. ఎన్ని అక్రమ కేసులు నమోదు చేసినా.. ఎవరు భయపడరని, ధైర్యంగా ముందుకొచ్చి పోరాడుతామన్నారు. గర్జించే సింహంకన్నా గాయపడ్డ సింహం ప్రమాదకరం అనే విషయాన్ని కూటమి నేతలు గుర్తుపెట్టుకోవాలన్నారు. వైఎస్ఆర్ సీపీకి చీకటి రోజులే కావచ్చు.. రేపటి రోజున పౌర్ణమి వచ్చి వైఎస్ఆర్సిపికి మంచి రోజులు వస్తాయని, ఇది దగ్గర్లోనే ఉందని తెలిపారు. అప్పుడు కూటమినేతలు ఇబ్బంది పడే పరిస్థితులు తలెత్తుతాయన్న విషయాన్ని వారు గుర్తుపెట్టుకోవాలన్నారు. ఈ కేసు విషయంలో వీరి చలపతిరావు కోవూరు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు ఎంతో ధైర్యంగా ఉన్నారని, కచ్చితంగా ఈ అక్రమ కేసు విషయంలో వైఎస్ఆర్సిపి న్యాయ పోరాటం చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూలి పనులు లేక వీధిన పడుతున్న కుటుంబాలు

## సీఐటీయు జిల్లా కార్యదర్శి సురేష్




**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో సిఐటియు 6వ మండల మహాసభలు సీఐటీయు మండల అధ్యక్షులు గుండుబోయిన శ్రీనివాసులు అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ మహాసభలలో సీఐటీయు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సురేష్ పాల్గొని మాట్లాడుతూ కరోనా సమయంలో భవన నిర్మాణ కార్మికులకు ఇసుక లేక కూలీలకు పనులు లేక లక్షలాది కుటుంబాలు వీధిన పడ్డాయని, కార్మికులకురూ 3వేలు ఆర్థిక సహాయం చేయాలని ప్రభుత్వానికి వినతి పత్రం ఇచ్చినా స్పందించలేదన్నారు. కార్మికులసంక్షేమ బోర్డులో కొన్ని వేల కోట్లు ఉన్నాయని, కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు అయితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వేతనాలను ఇతరఖర్చులకు భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నుండి నిధులు దారి మళ్లించింది. ఎటువంటి క్లైములు మంజూరు చేయలేదు. సంక్షేమ బోర్డును పునరుద్ధరించి పెండింగ్ లో ఉన్న క్లైములను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. శాసన సభ సమావేశాల్లో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం 1996ను అమలు చేస్తూ ఇతర రాష్ట్రాల్లో మాదిరి కార్మికులకు స్కీమ్ ప్రయోజనాలు వర్తింప జేయాలన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల చట్టాలను హరించి లేబర్ కోడ్ లను రద్దు చేశారు. గతంలో చంద్రబాబురూ 450 కోట్లు, జగన్మోహన్ రెడ్డి రూ 250 కోట్లు దారి మళ్లించారన్నారు. మనం తెలుసుకునేంతవరకు మన కష్టాన్ని లూటీ చేస్తూనే ఉంటారని తెలియజేశారు. ప్రశ్నించడం మానేసినప్పుడు వారికి బానిసలుగా తయారవుతారన్నారు. వారు ఇచ్చే రూ.500, 1000లు సారాకు బానిసలుగా తయారై ఎవరిని నియమించుకోవాలో ఇంగిత జ్ఞానాన్ని కూడా మర్చిపోతారన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం దానికి సంక్షేమ బోర్డు, సంక్షేమ బోర్డులో పనిచేసే కార్మిక వర్గానికి ఉపయోగ పడే రకరకాల ప్రయోజనాలు ఉంటాయనేది గుర్తుంచుకోవాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేఖ విధానాలపై భవన నిర్మాణ కార్మికులు పోరాటానికి సిద్ధం కావాలన్నారు. మోడీ పాలనలో అన్నింటి ధరలు ఆకాశాన్ని అంటడంతో కార్మికలోకం భవిష్యత్తు అంధకారంగా మారింది. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. సీఐటీయూ మండల కార్యదర్శి బత్తల రత్నయ్య, అధ్యక్షులు గుండుబోయిన శ్రీనివాసులు, భవన నిర్మాణ మండల కార్యదర్శి దండు జాన్సన్, ట్రెజరర్ టి.లక్ష్మి,కె సుబ్బారావు, మిడ్డే మీల్స్ కార్యదర్శి డి.రాములమ్మ, సభ్యులుఎం కామాక్షమ్మ, బి.ఆది లక్ష్మి, బి.భారతి, ఎస్.శేషయ్య, డి.వెంకట రమణ, నానాజీ, అరుణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలలో సీఐటీయూ జిల్లా నాయకులు హాజరత్తయ్య, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మూలి వెంగయ్య, మండల కార్యదర్శి రహంతుల్లా, మహిళా సంఘం మండల నాయకురాలు మూలి ప్రమీల సీనియర్ నాయకులు మహమ్మద్ గౌష్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీవాసవీకన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో

# నేటి నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణం లోని శ్రీ వాసవీకన్యకాపరమేశ్వరి కోదండరామ స్వామి ఆలయంలో ఈనెల 22వ తేదీ నుండి అక్టోబర్ 2వతేదీ వరకు శరన్నవరాత్రి మహోత్స వాలను ఘనంగా ప్రతిఏటాలాగే నిర్వహిస్తామని ఆలయ కమిటీ చైర్మెన్, మాజీ కౌన్సిలర్ దోర్నాదుల సురేష్‌బాబు, కార్యదర్శి పొన్నూరు హజరత్తయ్య, కోశాధికారి దేవతి సుధాకర్‌రావు, సంయుక్త కార్యదర్శి గార్లపాటి సురేష్‌బాబు, ఉత్సవకమిటీ సభ్యులు తెలిపారు. ఈ ఉత్సవాల్లో ఆర్యవైశ్యులు కుటుంబసమేతంగా హాజరుకావా లని, పట్టణంలోని అన్నివర్గాల భక్తులు హాజరై అమ్మవారి అలంకారాలను తిలకించి తీర్థప్రసా దాలు స్వీకరించాలని వారు కోరారు. ప్రతిరోజూ మేళతాళాలు, భాజాభజంత్రీలతో ఉత్సవాలు నిర్వహిస్తామని, అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, ప్రతిరోజూ ఒక్కో అలంకారంతో పూజలు నిర్వహిస్తామన్నారు. 22వతేదీన సోమ వారం కలశస్థాపన సందర్భంగా 108కలశాలతో ఉదయం 9గంటలనుండి శ్రీఆర్యవైశ్య మహిళలు స్థానిక పోలేరమ్మ గుడి(కాశీనాయనస్కూల్‌వద్ద) నుండి మేళతాళాలతో బయలుదేరి శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయానికి చేరుకుంటారని వారు పేర్కొన్నారు. ఈనెల 24వ తేదీన కలశస్థాపన, భువనేశ్వరి అలంకారం, 23వ తేదీన అన్నపూర్ణాఅంలకారం, 24వ తేదీన కాత్యాయని అలంకారం, 25వ తేదీన ధనలక్ష్మి అలంకారం, 26వ తేదీన రాజరాజేశ్వరీ అలం కారం, 27వతేదీన గజలక్ష్మి అలంకారం, 28వ తేదీన గాయత్రీఅలంకారం, 29వతేదీన సరస్వతీ అలంకారం (మూలానక్షత్రం), 30వతేదీన దుర్గా ష్టమి దుర్గాదేవి అలంకారం, అక్టోబర్ 1వ తేదీన మహర్నవమి మహిషాసురమర్ధిని అలంకారం, 2వ తేదీన విజయదశమి కన్యకాపరమేశ్వరి అలంకారంతో అమ్మవారికి వేదపండితుల ఆధ్వ ర్యంలో పూజలు నిర్వహిస్తామని, విజయదశమి సందర్భంగా అమ్మవారికి బంగారుచీరను అలంక రిస్తామని సురేష్‌బాబు తదితరులు వివరించారు. ఉత్సవకమిటీ సభ్యులుగా దోర్నాదుల లక్ష్మణ మూర్తి, సి.హెచ్ సుధీర్‌బాబు, పి.వి.సత్యనారా యణ, పి.శరత్‌బాబు, ఎస్.కిరణ్‌కుమార్, కె.సురేష్‌బాబు, రాజా వెంకటేష్, ఎం.హరికృష్ణ, ఎన్.సంతోష్‌కుమార్, ఆర్.సత్యనారాయణ, ఏవి రామ్మోహన్‌రావు, సి.హెచ్.తరుణ్, జి.వెంకటేశ్వ ర్లు, డి.శ్రీనివాసులు, శ్రీరామ్ శ్రీను, టి.చిన్న బాబులు వ్యవహరిస్తారని వారు పేర్కొన్నారు. 29వతేదీ సరస్వతి అలంకారం సందర్భంగా టెన్త్, ఇంటర్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రథమ, ద్వితియ, తృతీయ బహుమతులంద జేస్తామని, విద్యార్థులు మార్కులజాబితాలను దోర్నాదుల మల్లికార్జునరావు వద్దకు చేర్చాలని వారు పేర్కొన్నారు. అక్టోబర్2వతేదీన విజయ దశమి సందర్భంగా రాత్రి 7గంటలకు అంగ రంగ వైభవంగా మైదుకూరు శ్రీప్రసన్న సీతా రామీవెంట్స్ వారిచే శ్రీవెంకటేశ్వరకళ్యాణం, బజ రంగీ ప్రోగ్రామ్, అమ్మవారి వేషం, నరశింహ స్వామివేషం, బృందావనం ప్రోగ్రామ్, తాటిపర్తి వారిచే తీన్‌మార్‌డ్రమ్స్, వెన్నెల ఎకరేషన్ చిన్నాచే డిజె మ్యూజిక్స్, బాణాసంచాలతో గొప్ప పూలా లంకరణలతో విద్యుత్ దీపాలకాంతులతో భాజా భజంత్రీలతో వాసవీకన్యకాపరమేశ్వరి అమ్మవారి గ్రామోత్సవం జరుగుతుందని వివరించారు. భక్తులు విరివిగా కార్యక్రమాలకు హాజరై అమ్మ వారిని సందర్శించుకోవాలని, తీర్థప్ర సాదాలను స్వీకరించాలని కమిటీ ప్రతినిధులు కోరారు.

# మాదకద్రవ్య నిషేదంపై అవగాహన ర్యాలీ

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా యువమోర్చా నెల్లూరు జిల్లా అధ్యక్షుడు గుత్తా అశోక్ నాయుడు ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 8:00 గంటలకు గాంధీ బొమ్మ సెంటర్ నుండి వీఆర్‌సీ సెంటర్ వరకు, మాదకద్రవ్యాల కలిగే నష్టాలను తెలియజేస్తూ.. మాదకద్రవ్య నిషేదంపై అవగాహన ర్యాలీ జరుగును. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ, పోలీసు అధికారులు, పార్టీ పెద్దలు ముఖ్యఅతిథిలుగా పాల్గోనెదరు. కావున యువమోర్చా నాయకులు, కార్యకర్తలు, వివిధ మోర్చాల నాయకులు, వివిధ మండల అధ్యక్షులు యువత పెద్ద ఎత్తున పాల్గోని మాదకద్రవ్య వినియోగంపై యువ మోర్చా చేస్తున్నా ఈ బృహత్తర కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా కోరారు.

## మండలంలో క్రికెట్ టోర్నమెంట్ పాంప్లెట్ ఆవిష్కరణ



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఇందుకూరుపేట మండలం గంగపట్నం పల్లిపాలెం గ్రామ పరిధిలోని శ్రీ చాముండేశ్వరి అమ్మవారి దేవస్థానం పక్కన పెనుబల్లి రామకృష్ణయ్య-రమణమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ పాంప్లెట్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్టు వైస్ ప్రెసిడెంట్, కోఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ పెనుబల్లి కృష్ణ చైతన్య పాల్గొని క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'యువతలో స్ఫూర్తి నింపడానికి, ఆరోగ్యాన్ని పెంపొందించడానికి ఇటువంటి క్రీడా కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తం. యువకులు ఏకమై నిజాయితీతో ముందుకు సాగడానికి ఇవి మార్గదర్శకాలు అవుతాయి. భవిష్యత్తులో ఇలాంటి టోర్నమెంట్లు మరెన్నో నిర్వహిస్తాం' అని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, మోహన్ స్వరూప్, దండిగుంట వంశీకృష్ణ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

### జనతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

# రెడ్‌క్రాస్‌లో రక్తదాన శిబిరం



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** స్థానిక రెడ్ క్రాస్ సొసైటీ నందు జనతా ఫౌండేషన్ వ్యవస్థాపకులు మరియు న్యాయవాది దాసరి ప్రసాద్‌గౌడ్ ఆధ్వర్యంలో వారి మిత్రబృందం సహకారంతో ఆదివారం రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ సి.హెచ్ రామారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనతా ఫౌండేషన్ కార్యక్రమాలన్నీ తాను మొదటి నుంచి గమనిస్తున్నానని ముఖ్యంగా ఇందులో ఎక్కువ శాతం యువకులు సభ్యులుగా ఉంటూ ఇలాంటి కార్యక్రమాలను చేపట్టడానికి ప్రోహత్సాహాన్ని ఇస్తున్నటువంటి ఫౌండేషన్ ఫౌండర్ దాసర ప్రసాద్‌గౌడ్‌ని అభినందించారు. ప్రస్తుతం విష జ్వరాలు ప్రబలుతున్నటువంటి సమయంలో ఇలాంటి రక్తదాన శిబిరాలు అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నటువంటి వారికి చాలా దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాదాపు 60మంది పైగా స్వచ్ఛందంగా రక్తదానం చేయడం ఎంతో అభినందించదగ్గ విషయమని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.వెంకటసుబ్బారెడ్డి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, నరేంద్ర, నరసింహ, కోటేశ్వరరావు, రాజా, మనోజ్, మురళి, అంకయ్య నరసింహ, భగవాన్ రెడ్డి, శ్రీనాథ్, మాల్యాద్రి, శివ, రవి తదితర జనతా ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో బస్టాండు గతి అంతేనా..

# జనాల అవస్థలు ఇంతేనా..

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో అధునాథనంగా నిర్మించిన బస్టాండులో కనీసవసతులు కరువై ప్రయాణీకులు ఇబ్బంది పడుతున్నారు. గతంలో ఉన్న బస్టాండును తొలగించి రెండున్నర సంవత్సరాల క్రితం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి తన అన్న దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి పేరుతో ఏర్పాటు చేసిన ఎంజిఆర్ ఫౌండేషన్ ద్వారా దాదాపు 4కోట్ల రూపాయలకుపైగా వెచ్చించి అధునాతన బస్టాండును నిర్మించారు. ఈ బస్టాండుకు మున్సిపల్ నిధులు కూడా వెచ్చించారన్న విమర్శలు కూడా ఉండగా బస్టాండును అధునాతనంగా నిర్మించారే కానీ సౌకర్యవంతంగానిర్మించలేదన్న విమర్శలు కూడా ఉన్నాయి. ఏదేమైనా గత ప్రభుత్వంలో మంత్రులచేతులమీదుగా ఈ బస్టాండును ప్రారంభించారు. అయితే బస్టాండును మున్సిపాలిటికిగానీ, ఆర్టీసీకిగానీ స్వాధీనం చేయలేదంటున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈబస్టాండులో కనీసవసతులు కరువై ప్రయాణీకులు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారు. కనీసం తాగునీటి సౌకర్యం కల్పించకపోగా పరిస్థితిని గమనించిన నిత్యాన్నదాత, శ్రీసాంబశివచారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి శీతలతాగునీటిని, మజ్జిగను నిరంతరాయంగా సరఫరా చేసేలా ఏర్పాటు చేశారు. వందలాదిమంది ప్రయాణీకులు నిత్యం ఇక్కడనుండి రాకపోకలు సాగిస్తూ బస్సులకోసం వేచి ఉంటుంటారు. ప్రయాణీకులు కూర్చునేందుకు కేవలం 32కుర్చీలు మాత్రమే ఏర్పాటు చేయగా వాటిలో కొన్ని దెబ్బతిన్నాయి. కనీసం బెంచీలు కూడా ఏర్పాటు చేయలేదు. దాంతో ప్రయాణీకులు అధికంగా నేలపైనే కూర్చొని వేచి ఉంటుంటారు. ప్రయాణీకుల సౌకర్యార్థం అంటూ దుకాణాలకోసం



అధికంగా గదులు నిర్మించగా కొన్నింటిని మాత్రమే ప్రారంబించగా మిగ తావి తలుపులు వేయబడి దర్శనమిస్తున్నాయి. కాగా ప్రయాణీకుల సౌక ర్యార్థం భోజన, ఫలహారాల సౌకర్యం కల్పించలేదు. బస్టాండులో ప్రయాణీ కులకోసం ఒకవైపు మాత్రమే అవకాశం కల్పించగా ప్రయాణీకులు అధికం గా ఉన్న సమయంలో ఇరుకుగా ఉంటుంది. వర్షం సమయంలో గాలికి వర్షపు నీరు కూడా లోపలికి వెదజల్లబడుతుంటాయి. ఈ బస్టాండులో ప్రయాణీకులకు ఎవరు వసతులు కల్పించాలనే విషయమై స్పష్టత లేకుండా ఉంది. మున్సిపాలిటీనా, ఆర్టీసీనా, నిర్మించిన ట్రస్ట్‌నా అని పలువురు చర్చిం చుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు పరిశీలించి ప్రయాణీ కులకు తగిన కనీస వసతులు కల్పించాలని సర్వత్రా కోరుతున్నారు.

## కాశీనాయనాశ్రమంలో నేటి నుండి శరన్నవరాత్రులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** దసరా పర్వదినం సందర్భంగా ఆత్మకూరు శావార్లలోని తిరునాళ్ళ తిప్పవద్ద శ్రీ కాశీనాయన ఆశ్రమ ప్రాంగణంలో వెలసియున్న దుర్గామల్లేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 22వ తేదీ నుండి అక్టోబర్ 2వతేదీ వరకు అంగరంగ వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తామని తిప్పప్రదక్షిణం త్రిలోకాల ప్రదక్షిణమని, తిప్పను దర్శించుకోండి చెడు తిప్పలు తప్పించుకోండని శ్రీ కాశీనాయన పాదరేణువులు పేర్కొన్నారు. ఈ ఉత్సవాలకు అన్నీ ఏర్పాట్లు గావించారు. దుర్గామల్లేశ్వర స్వామి, అయ్యప్పస్వామి, సరస్వతిదేవి, కాశీనాయన, శ్రీరాముడు, తదితర దేవాలయాల సమాహారంగా ఉన్న తిరునాళ్ళతిప్పలోని శ్రీ కాశీనాయన ఆశ్రమాన్ని రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, రోజుకొన అలంకారంతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామ న్నారు. ఈనెల22వతేదీ అమ్మవారికి శ్రీరాజరాజేశ్వరి అలంకారంతో, 23వతేదీన శ్రీ ధనలక్ష్మిఅలంకారంతో, 24వతేదీన శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారంతో, 25వతేదీన శ్రీ బాలాత్రిపురసుందరీదేవి అలంకారంతో, 26న శ్రీ ధాన్యలక్ష్మి అలంకారంతో, 27న శ్రీ అర్ధనారీశ్వరి అలంకారంతో, 28న శ్రీ వనదేవత అలంకారంతో, 29న శ్రీ సరస్వతీదేవి అలంకారంతో, 30న శ్రీ మహిషాసురమర్ధిని అలంకారంతో, అక్టోబర్1వతేదీన శ్రీ భద్రకాళీ అలంకారంతో, 2వతేదీన దసరాపండుగ నిర్వహిస్తామని, భక్తులు విరివిగా హాజరై అమ్మవారిని దర్శించుకోవాలని, తీర్థప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు.

## శిథిలావస్థకు చేరుకున్న పాత గవర్నమెంట్ హాస్పిటల్

**పాత హాస్పిటల్‌లోని సామాగ్రికి సెక్యూరిటీ కల్పించని అధికారులు**



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రం లోని కొత్తగా హాస్పిటల్ భవనం ప్రారంభం కావ డంతో పాత గవర్నమెంట్ హాస్పిటల్ శిథిలా వ్యస్థకు చేరుకుంది. అయితే పాత భవనంలో ఉన్నటువంటి ఎలక్ట్రికల్ సామాగ్రి, ఇతర సామాగ్రి కొంతమేర పాత భవనంలో ఉన్నప్పటికీ పాత భవనానికి సంబంధించి ఎటువంటి సెక్యూ రిటీ లేకపోవడంతో హాస్పిటల్ లోపల ఉన్నటు వంటి ఎలక్ట్రికల్ వస్తువులపై దుండగుల కన్ను పడడం గమనార్హం. అంతేకాకుండా మద్యం ప్రియులకు మద్యం తాగేందుకు తూలేందుకు పడుకునేందుకు ఉండడంతో మద్యం ప్రియులకు సుఖ సౌఖ్యంగా తయారైందని, ఇకనైనా మండల స్థాయి అధికారులు స్పందించి పాత హాస్పిటల్ లోని సామాగ్రిని దొంగలపాలు కాకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు. పై విషయాలపై డాక్టర్ జనార్ధన్‌ను వివరణ కోరగా మేము పాత హాస్పిటల్‌కి సంబంధించి హాస్పిటల్‌ను ఎంపీడీవోకి అప్పగించడం జరిగిందని పాత హాస్పిటల్ పట్ల మొత్తం బాధ్యత ఎంపీడీవోకే ఉంటుందని డాక్టర్ జనార్ధన్ తెలిపారు.

ఆత్మకూరులో దోమలు ఫుల్..

## నివారణకు చర్యలు నిల్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణం మున్సిపాలిటీ అన్నపేరేకానీ జనాల అవస్థలు గురించి అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తు న్నారు. మున్సిపల్ కేంద్రంగా ఉన్న ఆత్మకూరులో కోతులు, కుక్కలు, గోమాతల బెడద తీవ్రంగా ఉంటూ జనాలు ఆందోళనకు గురవుతూ తరచూ ఇబ్బందిపడుతున్నారు. ఇదిలా ఉండగా పట్టణంలో డ్రైనేజి వ్యవస్థ అస్థవ్యస్థంగా ఉండడం, పట్టణ మధ్యలో పంటకాలువలు కూడా ఉండడంతో దోమలు విపరీతంగా ఉన్నాయి. జనాలు మెష్‌లు, దోమతెరలు తదితర ఎంతగా నివారణ చర్యలు చేపడుతున్నా దోమలు తగ్గడం లేదు. ఏళ్ళతరబడి పట్టణంలో బ్లీచింగ్ చల్లడం కానీ, ఫాగింగ్ చేయించడం కానీ, మలాథియాన్ పిచికారి చేయించడం కానీ లేనేలేదు. మున్సిపాలిటీలో ఏళ్ళ తరబడి దోమల నివారణకు మున్సిపాలిటీ తరపున చర్యలు లేకపోవడం విడ్డూరంగా ఉందని పలువురు వ్యాఖ్యానిస్తుంటారు. మున్సిపాలకులు ఈ దోమల నివారణ గురించి ఏమాత్రం ఆలోచించి కౌన్సిల్ సమావేశాల్లో చర్చించిన దాఖలాలు లేవు. అధికారులు కూడా ఈవిషయమై నిర్లక్ష్యంగా ఉన్నారన్న విమర్శలు అధికంగా ఉన్నాయి. ఎవరైనా ప్రముఖులు పర్యటించే సందర్భంగా రోడ్లపై బ్లీచింగ్ దర్శనమిస్తుందే తప్ప పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లించే పరిస్థితి లేదు. గతంలో ఫాగింగ్ చేయించడం, బ్లీచింగ్ చల్లించడం, మలాథియాన్ పిచికారి చేయించడం జరుగుతుండేది. నాలుగేళ్ళుగా అలాంటి పరిస్థితి లేదని సర్వత్రా విమర్శిస్తున్నారు. పాలకులపై కూడా విమర్శలు తీవ్రంగానే ఉన్నాయి. మరి పాలకులు, అధికారులు స్పందిస్తారేమో చూడాల్సి ఉంది.

### శరన్నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలం గంగపట్నం గ్రామంలో వెలసి ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ చాముండేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లకు సంబంధించి దేవస్థానం కార్యనిర్వహణాధికారి దాదా శ్రీనివాసరావు వివరాలు వెల్లడించారు. రేపు ఉదయం కలశ స్థాపన ఉంటుందని, అనంతరం ప్రతిరోజూ హెూమాలు నిర్వహిస్తామని తెలిపారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపా కటాక్షాలు పొందాలని కోరారు. ముఖ్యంగా మూలా నక్షత్రం రోజు (అమ్మవారి జన్మదినం) అయిన 29వ తేదీన అమ్మవారిని దర్శించుకుని పునీతులు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ గుండాల కృష్ణారెడ్డి, గంగపట్నం గ్రామ పంచాయతీ వైస్ సర్పంచ్ కొండూరు వెంకటరమణారెడ్డి, బోర్డు సభ్యులు మాధవ పూజారులు, రామకృష్ణ స్వామి, సిబ్బంది శరత్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే కావ్యకు ఉత్సవాలకు ఆహ్వానం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో నేటి నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించే శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవార్ల శరన్నవ రాత్రోత్సవాలకు హాజరవా ల్సిందిగా ఆదివారం ముసునూరులో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాల యంకి వెళ్లి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని ఈ కార్యక్రమానికి తప్పక హాజరు అవ్వాలని కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తప్పక హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ, పూజారి, సిబ్బంది ఉన్నారు.

# ఎమ్మెల్యే చొరవతో పైపులైన్ ఏర్పాటు మహిళల ఆనందం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం బుక్కాపురం పంచాయతీ పరిధిలోని చంద్రపడిగా తొగటపాలెం నందు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చొరవతో మంచినీటి పైపులైను ఏర్పాటు చేస్తున్నారు స్థానిక సర్పంచ్ చెరుకూరి రసూల్ ఉప సర్పంచ్ కాటం రమణా రెడ్డి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు యుద్ధ ప్రాతి పదికన పైపులైను ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు ఇందులో భాగంగా ఆదివారం పైపులైనుకు ఏర్పాటు చేశారు. స్థానిక సుగమంచి తిరుపాలు ఇంటి దగ్గర నుండి సుగమంచి నరసింహులు ఇంటి వరకు సుమారు 220 మీటర్ల దూరంలో ఈ పైపులైను ఏర్పాటు చేస్తున్నారు సుమారు 35 కుటుంబాలకు నీటి సమస్య లేకుండా పోతుందన్నారు భవిష్యత్తులో మరికొన్ని నివా సాలు ఏర్పాటు అయినా ఎలాంటి సమస్య లేకుండా ఈ పైపులైను ఉపయోగపడుతుందని వారు తెలిపారు అలాగే మండల తెలుగుదేశం పార్టీ కో క్లస్టర్ ఇంచార్జి పాములపాటి మాల్యాద్రి సమస్యను ఇటీవల ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఈ గ్రామాలలో పర్యటించినప్పుడు ఆ ప్రాంత మహిళలతో కలిసి నీటి సమస్యను ఆయన దృష్టికి తేగా వెంటనే స్పందించి ఇంత ప్రాతిపదికన ఈ సమస్యను పరిష్కరించాలని సర్పంచ్కు సూచించారు. ఆ మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు ఈసమస్య తీరినందున ఆ ప్రాంత నివాసులైన మహిళలు సంతోషంతో ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు అలాగే సర్పంచ్ ఉప సర్పంచ్లకు కృతజ్ఞతలు తెలిపారు.

# భద్రకాళి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం




**కలిగిరి/వింజమూరు, మేజర్‌న్యూస్ :** కలిగిరి మండలం, తెల్లపాడు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ భద్రకాళి అమ్మవారి దసరా శరన్నవరాత్రి ఉత్స వాలు సెప్టెంబర్ 22వ తేది సోమవారం మొదలు కొని అక్టోబర్ 2వ తేదీ గురువారం వరకు ఉభయకర్తలు, గ్రామస్తులు,భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించబడును. ఈ రోజులలో శ్రీ భద్రకాళి అమ్మవారిని దశావతారాలలో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించడం జరుగు తుంది. అందులో భాగంగా 22వ తేదీ సోమ వారం బాల త్రిపుర సుందరి దేవిగా, 23వ తేదీ మంగళవారం గాయత్రీ దేవిగా, 24వ తేదీ బుధవారం లలిత త్రిపుర సుందరీ దేవిగా, 25వ తేదీ గురువారం సరస్వతీదేవిగా 26వ తేదీ శుక్ర వారం అన్నపూర్ణాదేవిగా, 27వ తేదీ శనివారం మహాలక్ష్మి దేవిగా, 28వ తేదీ ఆదివారం రాజరాజేశ్వరి దేవిగా, 29వ తేదీ సోమవారం కాత్యాయిని దేవిగా, 30వ తేది మంగళవారం దుర్గాష్టమి సందర్భంగా దుర్గాదేవిగా, అక్టోబర్ 1వ తేదీ బుధవారం మహర్నవమి సందర్భంగా శ్రీ మహిషాసుర మర్దిని దేవిగా, 2వ తేదీ విజయదశమి రోజు సాక్షాత్ శ్రీ భద్రకాళి దేవి అమ్మవారిగా దర్శనం కల్పిస్తారు. ఈ రోజులలో ప్రతిరోజు ఉదయం 6 గంటలకు శ్రీ భద్రకాళి అమ్మవారికి విశేష పంచామృత స్నాపన అభిషే కాలు, అనంతరం అలంకరణ తీర్థ ప్రసాద వినియోగం జరుగుతుంది. ప్రతిరోజు సాయం కాలం ఏడు గంటలకు శ్రీభద్రకాళి అమ్మవారికి విశేషంగా కుంకుమార్చనలు నిర్వహించబడును. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం జరుగుతుంది. అక్టోబర్ 2వ తేదీ గురువారం విజయదశమి రోజు విశేషంగా శ్రీ భద్రకాళి అమ్మవారిని అలంకరించి సింహ వాహనంపై అంగరంగ వైభవంగా గ్రామోత్సవం నిర్వహిం చడం జరుగుతుంది. 2వ తేదీ విజయదశమి రోజు గొప్ప అన్నదాన కార్యక్రమం, పందరి భజన, కోలాటం, నవదుర్గల వేషాలు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చబడును. ఈ దసరా నవరాత్రి ఉత్సవాలలో భక్తులు వేలాదిగా పాల్గొని ఉద్యోగ ప్రయత్నం, వివాహ ప్రయత్నం, సంతాన ప్రాప్తి కొరకు ప్రయత్నించువారు ఈ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపా కటాక్షాలకు పాత్రులు కావాల్సిందిగా, అమ్మవారి ఆశీస్సులు పొందవలసిందిగా దేవస్థానం అర్చకులు రమణ దీక్షతులు, ధర్మకర్త జూపల్లి వెంకటేశ్వరరావు, శ్రీ భద్రకాళి అమ్మవారి దేవస్థానం కమిటీ సభ్యులు తెలియజేశారు.

# ఏపీ గ్రామ సర్వేయర్ల నూతన కార్యవర్గం ఎంపిక



**కావలి, మేజర్‌న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ గ్రామ సర్వేలు సంఘం నెల్లూరు జిల్లా శాఖ కార్యవర్గ ఎన్నికల కార్యక్రమం ఆదివారం నెల్లూరు డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే అధికారి భవనంలో ఎన్నికల కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో కావలి డివిజన్ పరిధిలోని జలదంక మండలంలోని బ్రాహ్మణకాక సచివాలయంలో పనిచేస్తున్న గ్రామసర్వే బీద లక్ష్మానందం జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ని కైన జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.. ఈ జిల్లాలో నూతన కార్యవర్గం 2025-28 వరకు జిల్లాలో గ్రామ సర్వేల అభ్యున్నతికి పాటుపడుతూ వారి సమస్యలపై నిరంతరం పోరాటం చేసి యూని యన్ సభ్యులకు అండగా ఉంటానని తెలిపారు. అలాగే జిల్లాలో సర్వేలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు కూడా తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అదేవిధంగా జిల్లా ఉపాధ్యక్షులుగా ఎం. శ్రీనివాసులు సెక్రెటరీగా షేక్ అసమతుల్లా, ఆర్గనైజింగ్ సెక్రెటరీ షేక్ నయాజ్ జాయింట్ సెక్రెటరీగా సిహెచ్ నాగశివ, సాయినాథ్, కోశాధికారిగా ఎం.చైతన్య, మహిళా విభాగంలో సెక్రెటరీగా ఎం.వింధ్య స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీగా కే.గంగాధరంను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికల నిర్వహణ అధికారి ఎస్.గోపాలకృష్ణ అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా ఎం.మహేష్ ఎన్నికల ప్రక్రియ నిర్వహించడం జరిగింది.

## ఎమ్మెల్యేని కలిసిన ఆర్టీసీ యూనియన్ నాయకులు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని ఏపీఎస్ఆర్టీసీ కావలి డిపో ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన దేవరకొండ శ్రీను, ఎంప్లాయిస్ యూనియన్ కావలి శాఖ నాయకులు కలిసి ఆదివారం స్థానిక ముసునూరులో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్థానిక ముసునూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నూతన నూతనంగా ఎన్నికైన గౌరవ అధ్యక్షులు, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎమ్మెల్యే కావ్యాన్ని ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సిబ్బందికి సమస్యల పరిష్కారానికి యూనియన్ నాయకులు కృషి చేయాలని ప్రతి ఒక్కరికి నేను అండగా ఉంటానని తెలిపారు.

## మాలకొండారెడ్డి సైకిల్ సవారీకి 50 ఏళ్లు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** సైకిల్ సవారి ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా వ్యాధులకు దూరంగా జీవించవచ్చునని లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండ రెడ్డి పేర్కొన్నారు. ఎం.మాలకొండరెడ్డి మాట్లాడుతూ.. గత ఐదు దశాబ్దాల నుండి మాలకొండ రెడ్డి సైకిల్ని ప్రయాణ సాధనంగా వినియోగి స్తున్నారు. ఇప్పుడు ఆరోగ్య సాధనంగా మారింది. ప్రతిరోజు సైకిల్ తొక్కడం వల్ల టైప్ వన్ టు డయాబెటిస్ బాధితుల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని వివిధ అధ్యయనాల ద్వారా గుర్తించారని తెలిపారు. కరోనా సమయంలో కూడా ప్రతి ఒక్కరూ వ్యాయామం చేయడం యోగా చేయడం ద్వారా ఆరోగ్యం పట్ల అవగాహన పెంచుకొని సంపూర్ణ ఆరోగ్యంగా జీవించాలని కలలు కన్నారని తెలిపారు. సైకిల్ తొక్కడం ద్వారా ప్రతి ఒక్కరికి వ్యాధులకు దూరంగా ఆరోగ్యంగా జీవించవచ్చునని తెలిపినారు ఎం మాలకొండ రెడ్డి1975 నుండి 2025 వరకు సుమారు 50 సంవత్సరాల నుండి సైకిల్ తొక్కుతూ ఆరోగ్యంగా ప్రయాణం చేస్తున్నాడని తెలిపారు. అందువలన విద్యార్థులు యువత నేడు సైకిల్ వాహనాన్ని వినియోగించి సంపూర్ణ ఆరోగ్యంగా సమాజంలో జీవించాలని కోరారు.

## కృష్ణపట్నం గ్రామస్తులకు బీజేపీ ఉచిత వైద్యం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కృష్ణపట్నం గ్రామస్తులకు భారతీయ జనతా పార్టీ జయభారత్ హాస్పిటల్ ద్వారా ఉచిత వైద్య సేవలు అందించింది. సేవా పక్షోత్సవాల్లో భాగంగా ఆదివారం మెడికల్ క్యాంపును స్థానికంగా ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి వైద్య శిబిరం ప్రారంభించారు. బిజెపి నాయకులు సారథ్యం వహించినారు. పార్టీ నాయకులు పిలుపుమేరకు స్థానిక మాజీ ఎంపీటీసీ సభ్యులు కారంచేటి శివరామ ప్రసాద్ శర్మ వైద్య శిబిరానికి విచ్చేశారు. హాస్పిటల్ వైద్యులు రోగులకు ఉచిత వైద్య పరీక్షలు జరిపి అవసరమైన వారికి మందులు ఇచ్చారు. ఈ కార్యక్రమం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. మండల పార్టీ అధ్యక్షులు సంపత్ రెడ్డి, కార్యదర్శి శివ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దేశ ఆత్మ గౌరవాన్ని భావితరాల మేదో సంపదను

కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.సంజయ్ కుమార్

# మోదీ పదేళ్ల క్రిందటే తాకట్టు పెట్టారు !



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** ప్రధాని మోదీ కున్న విదేశీ మోజు వల్ల గత 11 సంవత్సరాలలో మన దేశ జ్ఞాన సంపద, నైపుణ్యమైన యువతను దేశ అభివృద్ధికి కాకుండా, విదేశాలకు సేవలందించేందుకు, వలసలకు తోడ్పడేటట్లు ప్రోత్సహించారని, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కే.సంజయ్ కుమార్ ఆరోపించారు. నెల్లూరు రూరల్ కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మోడీ ప్రధాని అయిన వెంటనే ప్రణాళికా సంఘం లాంటి వ్యవస్థలను ఎత్తివేసారని, ప్రతిగా నీతి ఆయోగ్ లాంటి వ్యవస్థలను నీరుగార్చారని, దేశంలో ప్రజా సొమ్ము కోట్లాది రూపాయలు ఐఐటి, ప్రముఖ మెడికల్ కాలేజీలు, రీసెర్చ్ సెంటర్లుకు ఖర్చుపెట్టి, డిగ్రీ పట్టాలు పుచ్చుకొని వస్తున్న మేదో సంపద కలిగిన విద్యార్థులను దేశ అభివృద్ధికి వినియోగించకుండా, మనదేశంలో ఉపాధి కల్పించకుండా బాధ్యతారహితంగా విదేశాలకు వెళ్లేట్లు మాయమాటలతో ప్రోత్సహించడం బిజెపి అగ్ర నాయకులు కు మాత్రమే దక్కిందని, ప్రపంచంలో ఏ దేశ నాయకులు ఇలాంటి పని చేయరని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో వనరులు, సంపద, ప్రాచీన సంస్కృతి గల భారతదేశానికి మోడీ ముందు చూపు లేకపోవడం, ఇప్పుడు చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు అమెరికా వాణిజ్య సుంకాలు, హెచ్‌వన్ బి వీసాల ఫీజుల పెంపు, ఇవన్నీ తలనొప్పిగా మారి నేడు ఏదో వృక్షం కింద జ్ఞానోదయం కలిగినట్లు, మనకు అతి పెద్ద శత్రువు ఇతర దేశాలపై ఆధారపడటం అని పలకడం హాస్యాస్పదంగా ఉందని, తమ నేత రాహుల్ గాంధీ పేర్కొన్నట్లు బలహీన ప్రధాని అనడంలో ఏ మాత్రం తప్పులేదని సంజయ్ అన్నారు. స్థిరమైనటువంటి ప్రణాళికలు, విదేశాంగ విధానంలో వైఫల్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని, నిన్నటి వరకు చైనా ఉత్పత్తులు తగలబెట్టండి అని పిలుపునిచ్చిన ఆయన సహచరులు.. నేడు చెలిమి అన్నట్లు, ఆగస్టులో చైనా నుండి భారత్ కు దిగుమతులు 10.9 బిలియన్ డాలర్లు అయితే, భారత్ నుండి 1.21 బిలియన్ డాలర్లు నమోదైతే, చైనాతో వాణిజ్యం పెరిగిందని చంకలు గుద్దుకుంటున్నారని, మోడీ స్పష్టమైన విధానాలు లేక ప్రస్తుత ఆర్థిక వ్యవస్థ పూర్తిగా గాడి తప్పిందని వివరించారు. మోడీ ప్రధాని అయ్యాక అనేకమంది భారతీయులు విదేశాల మోజుతో స్వచ్ఛందంగా భారతీయ పౌరసత్వాన్ని వదులుకోవడానికి ఎగబడ్డారని, ఇప్పటికీ దశాబ్ద కాలంగా అమెరికాలో గ్రీన్ కార్డుల కోసం వేచి ఉన్న వారి సంఖ్య 11లక్షలు పై మాటగా ఉందని, దసరా దీపావళికి స్వదేశానికి రావాలని విమానం ఎక్కి కూర్చున్న ప్రయాణికులు పెద్ద సంఖ్యలో ట్రంప్ ప్రకటన తెలుసుకొని హుటాహుటిన విమానం దిగిపోవాలని సిబ్బందిని వేడుకోవడం విదేశాలలో ఉన్న వారికి దేశం పట్ల ఎంత నమ్మకం, గౌరవం ఉందో దీన్ని బట్టి అర్థమవుతుందని విమర్శించారు. ఇకనైనా మోడీ కళ్ళు తెరవాలని ఇతర దేశాలపై ఆధారపడటం వల్ల దేశ అభివృద్ధి విఫలమవుతుందని, మనకు శత్రువులు ఎవరూ లేరని స్వయంగా ప్రకటించిన మోడీ, మేక్ ఇన్ ఇండియా లాంటి పథకాలు పేరుకు మాత్రమే కాకుండా చదువుకున్న యువతకు అందుబాటులోకి తేవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ సుధీర్, రూరల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున్ రెడ్డి, గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో సమిష్టిగా స్వచ్ఛత పాటించాలి

▶▶ స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం సాధించాలి ▶▶ శ్రమతో ప్రజారోగ్యం కాపాడుతున్న కార్మికులు









**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** సమాజంలో అన్నివర్గాలవారు సమిష్టిగా స్వచ్ఛత పాటించాలని, ముఖ్యమంత్రి కలలుకంటున్న స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం సాధించాలని, మంత్రి పొంగూరు నారాయణ స్వచ్ఛసాధన ఆశయాన్ని నెరవేర్చాలని నెల్లూరు డెల్టా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, తెలుగుదేశం క్లస్టర్ ఇన్‌చార్జ్ డాక్టర్ పోకల రవి పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఇచ్చిన పిలుపు మేరకు అన్ని మున్సిపాలిటీల్లో స్వచ్ఛఉత్సవ్ 2025 కార్యక్రమాన్ని నెల్లూరు లోని 45వ డివిజన్‌లో డాక్టర్ రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా అవగాహనా ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ రవి స్వయంగా చీపురుపట్టి వీధులను శుభ్రవం చేశారు. కాలువలను స్వయంగా శుభ్రం చేశారు. శ్రమతో ప్రజారోగ్యం కాపాడుతున్న కార్మికులను డాక్టర్ రవి శాలు వాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి ప్రసంగిస్తూ అందరూ ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంగా ప్రభుత్వం స్వచ్ఛతహీసేవ కార్యక్రమం అమలుచేస్తుందన్నారు. అన్నివర్గాల వారు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఆయన కోరారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే అందరం ఆరోగ్యంగా ఉంటామన్నారు. అందరి ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం ఈకార్యక్రమం రూపొందించిందన్నారు. తమ ఇళ్ళలోని చెత్తాచెదారాలను ఎక్కడబడితే అక్కడ వేయకుండా కార్పోరేషన్ వాహనాలకు అందించాలని ఆయన పేర్కొన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలి, అన్ని ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పసాధనకు పురపాలకశాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కార్యదక్షులయ్యారని, ఆయన సారధ్యంలో తమవంతుగా ఈకార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అన్నివర్గాల వారు తమవంతుగా సామాజికారోగ్యం లక్ష్యంగా తమవంతు నియమాలు పాటించాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపట్ల జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ రవి కోరారు. అందరం ఈవిషయమై బాధ్యతాయుతంగా ఉందామని, ఆరోగ్యవంతంగా ఉందామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శరన్నవరాత్రుల విశిష్టత

## అజ్ఞానమనే మహిషాసురునిపై జ్ఞాన విజయం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** పది రోజుల పండుగ శరన్నవరాత్రులు కేవలం తొమ్మిది రోజుల పండుగ కాదు, ఇది పది రోజుల పర్వం. పది రోజుల తర్వాత వచ్చే విజయదశమి పండుగతో దీనికి పరిపూర్ణత వస్తుంది.ఈ సంవత్సరం (2025) దేవి నవరాత్రులు తొమ్మిది రోజులకు బదులుగా, విజయదశమి పండుగతో కలిపి మొత్తం 11 రోజులు జరుగుతాయి. దీనికి ప్రధాన కారణం 'తిథి వృద్ధి' చెందడమే.

**ప్రాముఖ్యత :** మహిషాసురుడు అనే రాక్షసుడిని సంహరించడానికి దుర్గాదేవి తొమ్మిది రోజులు యుద్ధం చేసి, పదవ రోజు విజయం సాధించినందుకు ప్రతీకగా ఈ నవరాత్రులు జరుపుకుంటారు.

**కథనం :** హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన పండుగలలో శరన్నవరాత్రులు ఒకటి. ప్రతి సంవత్సరం ఆశ్వయుజ మాసంలో వచ్చే ఉత్సవాలు దుర్గా దేవి ఆరాధనకు అంకితం చేయబడ్డాయి. ఈ పండుగ వెనుక ఉన్న ప్రధాన కథ మహిషాసుర మర్ధని.

**మహిషాసురుడి కథ :** పూర్వకాలంలో, మహిషాసురుడు అనే రాక్షసుడు తన తపస్సు ద్వారా బ్రహ్మదేవుని నుంచి అద్భుతమైన వరాలను పొందాడు. కేవలం ఒక స్త్రీ చేతిలో మాత్రమే తనకు మరణం సంభవించాలని వరం కోరాడు. ఈ వరం పొందగానే అతడు స్వర్గ లోకంపై దాడి చేసి దేవతలను ఓడించి, ఇంద్రుని సింహాసనాన్ని ఆక్రమించుకున్నాడు. దేవతలంతా దిక్కు తోచక త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులను ఆశ్రయించారు. మహిషాసురుడి అరాచకాలను అంతం చేయడానికి, త్రిమూర్తులు, ఇతర దేవతల శక్తితో ఒక దివ్యమైన శక్తి ఉద్భవించింది. ఆ శక్తియే దుర్గాదేవి. ఆమె వివిధ ఆయుధాలతో సింహాన్ని వాహనంగా చేసుకొని మహిషాసురుడితో తొమ్మిది రోజుల పాటు భీకరంగా యుద్ధం చేసింది. చివరికి, పదవ రోజున మహిషాసురుడిని సంహరించి విజయం సాధించింది. ఈ విజయాన్ని దేవతలు, మానవులు సంబరాలుగా జరుపుకున్నారు. అదే ఈరోజు మనం జరుపుకునే విజయదశమి.

**ఆధ్యాత్మిక ప్రాముఖ్యత :** ఈ కథకు ఆధ్యాత్మికంగా కూడా లోతైన అర్థం ఉంది. మహిషాసురుడు మానవులలో ఉండే అజ్ఞానం, అహంకారం, చెడు లక్షణాలకు ప్రతీక. దుర్గాదేవి జ్ఞానం, ధైర్యం, సత్యానికి ప్రతీక. నవరాత్రులు అంటే, మనలోని చెడు లక్షణాలను తొలగించుకొని, జ్ఞానాన్ని పొంది, అంతిమంగా విజయం సాధించడం. శరన్నవరాత్రులు కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, ఇది మన జీవితంలో మంచిని, సత్యాన్ని స్థాపించుకోవడానికి, అజ్ఞానాన్ని తొలగించుకోవడానికి ఒక అవకాశంగా భావించాలి. ఈ పది రోజులు అమ్మవారిని పూజించడం ద్వారా ఆశీస్సులు పొంది, విజయ మార్గంలో పయనించాలి.

# ప్లాస్టిక్ ను వీడండి.. గుడ్డ సంచలను వాడండి

- శివాజీ యూత్ ఫౌండేషన్ సేవలు మరువలేనిది
- టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి




**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** శివాజీ యూత్ ఫౌండేషన్, జానవారధి సేవా సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ప్లాస్టిక్‌ని వీడండి. గుడ్డ సంచులు వాడండి అనే నినాదంతో పెద్ద ఎత్తున వాటిని సిద్ధం చేశారు. ఈ గుడ్డ సంచులను నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి రెడ్డి గిరిధర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శివాజీ యూత్ ఫౌండేషన్ ఫౌండర్, సీఈఓ డాక్టర్ మోపూరు భాస్కర్ నాయుడు గత 25 సంవత్సరాలుగా ఎన్నో సామాజక సేవా కార్యక్రమాలు చేస్తూ యువతకి స్ఫూర్తి దాయాకంగా నిలిచారని కొనియాడారు. ఈ సందర్బంగా మోపూరు భాస్కర్ నాయుడు మాట్లాడుతూ.. దేవీ నవరాత్రుల సందర్బంగా ఆలయాల దగ్గర ప్లాస్టిక్ వినియోగం నిరోధించి దేవుని పూజా సామాగ్రి ని గుడ్డ సంచేలలో తీసుకొని వెళ్ళేవిధంగా చేయడం మన భాధ్యత అని తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ రూరల్ సెల్ అధ్యక్షురాలు చీకవోలు శాంతి, నెల్లూరు పార్లమెంటరీ తెలుదేశం పార్టీ మీడియా కో ఆర్డినేటర్ జలదంకి సుధాకర్, వెలమ యువత ఫౌండేషన్ తేజ నాయుడు, స్వాన్ ఓఆర్‌జీ భానుతేజరెడ్డి, అవెన్యూస్ సీనియర్ సెకండరీ స్కూల్ కరెస్పాండంట్ పెనుబల్లి కృష్ణ చైతన్య, చీకవోలు శ్రీనివాసులు, మోపూరు కార్తికేయ నాయుడు, దూడల సుధీర్, 28వ డివిజన్ ఇన్‌చార్జ్ చక్కా సునీల్, పాయూరు సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** పిల్లల ఆరోగ్యంతో పాటు ఇంటి పరిసర ప్రాంతాలు పరిశుభ్రత పాటించేందుకు తల్లులు శ్రద్ధ చూపాలని టాటా ట్రస్ట్ ప్రోగ్రాం అసోసియేట్ జునైద్ అన్నారు. ఉప్పంగి హరిజనవాడ లోని రాస్ ఐసిడిఎస్ అంగన్వాడీ కేంద్రంలో 8వ పోషణ మహోత్సవం ఆదివారం నిర్వహించి తల్లులకు అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి టాటా ట్రస్ట్ ప్రోగ్రాం అసోసియేట్ జునైద్ హాజరై పౌష్టిక ఆహారం, అవసరం గురించి వివరించారు. గర్భవతి అయిన తల్లి తీసుకోవాల్సిన ఆహారం శిశువులకు తల్లిపాలు అందించడం గురించి, పిల్లల్లో వచ్చే ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం వల్ల పలు రకాల జబ్బుల నుంచి బయటపడవచ్చున్నారు. పౌష్టికాహార లోపం వల్లే పిల్లల్లో ఎదుగుదల, మానసిక ఆరోగ్య సమస్యలు తలెత్తుతుంటాయని వాటిని అధిగమించడానికి శ్రద్ధ చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిల్లల తండ్రులకు పౌష్టికాహారం తయారీలో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఎం.అరుణకుమారి, కె.నాగరత్న, జి.గీత, ఆర్.అరుణ, పి.విజయనిర్మల, వై.యాస్మిన్, సూపర్వైజర్ కే.శ్రీదేవి, అంగన్వాడి సహాయ కార్యకర్త జి.నాగరాజమ్మ, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే థామస్ చొరవతో ఆలయ రహదారికి చర్యలు-కిషన్ చంద్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్ :** వెదురుకుప్పం మండలం వేపిరి కొండపై వెలసి ఉన్న శ్రీ వల్లి దేవయాని సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయమునకు వెళ్లే రహదారి నిర్మాణానికి ఎమ్మెల్యే థామస్ చొరవతో చర్యలు చేపట్టనున్నట్లు గంగాధర నెల్లూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గురుశాల కిషన్ చంద్ పేర్కొన్నారు. ఆదివారం పాత గుంట పంచాయతీ ప్రజలు గురుశాల కిషన్ చంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆలయమును సందర్శించి ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలని కోరారు. ఆలయ నిర్మాణం నేపథ్యంలో ఆలయమునకు వెళ్లే మార్గమును అభివృద్ధి పరచాలని గ్రామస్తులు కోరారు. దీంతో గురుసాల కిషన్ చంద్ సమస్యను ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తామని, తన వంతు సహాయంగా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని గ్రామస్తులకు వివరించారు. అనంతరం గ్రామస్తులు కిషన్ చందు ను సన్మానించి సత్కరించారు. కార్యక్రమంలో గుండు పల్లి గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు శ్రీనివాసులు, మారేపల్లి మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి, పాత గుంట గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి షణ్ముగం రెడ్డి, తిరుపాల్, భాస్కర్ నాయుడు, సాంబశివరెడ్డి, గురుమూర్తి, లోకనాథం, ధనపాల్, శంకర్ రెడ్డి, కోటి, మునిరత్నం, శివలు పాల్గొన్నారు.

## రంగినేనిని పరామర్శించిన రమేష్ మిత్రబృందం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ పదవిని ఆశించిన మాజీ మార్కెట్ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడుకు కూటమి పొత్తులో భాగంగా ధర్మకర్తల మండలి అధ్యక్షులుగా నియామకం అవు తుంది అనుకున్న సంధర్భంలో జన సేన నాయకులు కొట్టే సాయి ప్రసా ద్‌కు కేటాయించారు. దీంతో తీవ్ర నైరాశ్యంలో ఉన్న చెంచయ్య నాయు డు విజయవాడ నుంచి వెంకటగిరికి విచ్చేసిన ఆయనను మర్యాద పూర్వకంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు కాసరం రమేష్ కలవడం ప్రధాన్యత సంతరించుకుంది, దీంతో తీవ్ర నైరా శ్యంలో ఉన్న చెంచయ్యను ఆయన కాసరం రమేష్ మిత్ర బృందం ఆదివారం కలిసి పరామర్శించారు. కూటమి పొత్తులో భాగంగా సాయికి ఇవ్వడం. అంతిమ నిర్ణయం అధిష్టా నమే అయినప్పటికి ఆనాడు ప్రతి పక్షంలో ప్రజాసమస్యలపై మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డితో వైసీపీ రౌడీమూకలు దాడిలో ఎదురురొమ్ము విరుచుకొని పోరాడిన వారిలో మాతోపాటు చెంచయ్య ఒకరని ఈ సందర్భంగా గుర్తు చేసుకు న్నారు. ఆయనను కలిసిన వారిలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చెలికం పాపి రెడ్డి, టౌన్ బ్యాంకు మాజీ డైరెక్టర్ బాలు. ఢిల్లీబాబు, కోరా రాకేష్, చుక్కల రమేష్, తుమ్మ బాల, మహేష్, శ్రీకాళహస్తి రిపబ్లిక్ క్లబ్ సభ్యులు వేముల నరేంద్ర, వివేక్ గౌడ్, కిషోర్, మొద్దు సురేష్ తదితరులు ఉన్నారు.

## వైసీపీ మరో ఘోర అపచారం..అంజూరు చక్రధర్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** తిరుమల శ్రీవారి ప్రతిష్ఠను వైసీపీ పాలనలో టీటీడీ అధికారి రవికుమార్ పరకమణిలో ప్రతి రోజు లక్షలాది రూపాయలు డాలర్స్ దొంగ లించడంపై, వీలైనంత త్వరగా దర్యాప్తు చేసి, ఈ వ్యవహారంలో ఉన్న దోషులను కఠినంగా శిక్షించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవలని జనసేనపార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ కోరారు. ఈ సందర్భంగా అంజూరు చక్రధర్ మాట్లాడుతూ తిరు మల శ్రీవారికి హుండీలు ద్వారా వచ్చిన కానుకలు, ముడుపు లను దోచుకెళ్ళడం ఘోరమైన అపచారం వైసీపీ ఐదేళ్ల పాలనలో అవినీతి రాజ్యమేలింది. సమస్త వనరులు, చివరకు తిరుమల శ్రీవారి సొత్తునూ వదలలేదు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ధార్మిక సంస్థలలో, టిటిడి వంటి సంస్థలలో జరిగిన దోపిడీకి సంబంధించిన సంఘటనల పై ప్రత్యేకమైన జ్యుడీషియల్ కమిషన్ చేత విచారణ జరిపించి, వెంకన్న సంపదను దోచుకున్న దొంగలను కఠినంగా శిక్షించి, భక్తుల మనోభావాలను కాపాడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## తెలుగులో ప్రభుత్వ ఉత్తర్వుల పట్ల హర్షం

**పలమనేరు మేజర్‌న్యూస్ :** ఒక్కరోజే తెలుగులో పద కొండు జీవోలను విడుదల చేయడం పట్ల తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి.తు లసినాథం నాయుడు హ ర్షం ప్రకటించారు. ఇదే స్ఫూర్తితో ప్రభుత్వ కార్యకలాపాలు అన్నీ కూడా గ్రామ సచివా లయం నుండి రాష్ట్ర సచివాలయం వరకు తెలుగు భాషలో జరిగేలా చర్యలు తీసుకోవా లన్నారు. తెలుగు అధికారభాషా సంఘాన్ని నియమించి తెలుగు భాషా రక్షణకు మార్గాలు అన్వేషించాలన్నారు. తెలుగు మాధ్యమాన్ని పునరుద్ధరించి, తెలుగు మాధ్యమంలో చదువుకున్న వారికి ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రాధాన్యం కల్పించినప్పుడే తెలుగు భాష మనగలుగుతుందన్నారు.

## ఘనంగా తల్లిదండ్రుల సమావేశం




**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** తల్లిదండ్రులు చదువుతోపాటు ఆట, పాటలలో ప్రోత్సహించాలని నవాబుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నెల్లూరు జాకీర్ హుస్సేన్ నగర్ లోని ఎస్.వి.ఆర్. హైస్కూలు నందు తల్లిదండ్రుల సమావేశం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా నెల్లూరు సిటీ మండల విద్యాశాఖ అధికారి ఎస్.కె. హమీద్ మాట్లాడుతూ తల్లి దండ్రులు పిల్లలతో స్నేహ పూర్వకంగా మెలగాలని కోరారు. స్కూలు కరెస్పాండెంట్ అందే శ్రీనివాసులు మాట్లాడుతూ తల్లిదరులకు పిల్లలే నిజమైన ఆస్థి. అటువంటి పిల్లల పట్ల బంగారు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారిపై ప్రతి రోజూ దృష్టి పెట్టి ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి.రమేష్‌బాబు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నెలసరి పరిశుభ్రతపై అవగాహన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పద్మావతి మహిళా వర్సిటీ, మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో బైరాగిపట్టెడ లోని బిసి కళాశాల గర్ల్స్ హాస్టల్ విద్యార్థినులకు నెలసరి పరిశుభ్రతపై ఆదివారం అవగాహన కల్పించారు. ఇందులో కార్యక్రమ నిర్వాహకులు డా.ఇ.కోన ప్రభ మాట్లాడుతూ నెలసరి సమయంలో పరిశుభ్రతను పాటించి మహిళలు బాలికల ఆరోగ్య పరిరక్షణకు అత్యంత అవసరమని పేర్కొన్నారు. సరైన పరిశుభ్రత లేకపోతే చర్మ అలర్జీలు, ఫంగల్ ఇన్ఫెక్షన్లు, పునరుత్పత్తి వ్యవస్థకు సంబంధించిన అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం వున్నదన్నారు. అనంతరం నెలసరి సమయంలో వ్యక్తిగత పరిశుభ్రత, శానిటరీ ప్యాడ్ల సురక్షిత వాడకం నిర్వహణ, వ్యర్థాల సరైన పారవేత ఆరోగ్య సమస్యల నివారణకి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియ జేశారు. జంక్ ఫుడ్స్ కి దూరంగా వుండాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ కె.రాధారాణి, మహిళా అధ్యయన కేంద్ర ప్రాజెక్ట్ అసిస్టెంట్ శ్రీమతి వి.ప్రీతి, 80 మంది హాస్టల్ విద్యార్థినులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ నారమల్లి సేవలు చిరస్మరణీయం

### - టీడీపీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు మాజీ ఎంపీ నారమల్లి శివప్రసాద్ సేవలు చిరస్మరణీయ మని చిత్తూరు టీడీపీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివా రం ఆయన మాజీ పార్లమెంట్ సభ్యులు నారమల్లి శివప్రసాద్ 7వ వర్ధంతి సందర్భంగా సమాది వద్ద పూజా కార్యక్రమం నిర్వహించి, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ చిత్తూరు పార్లమెంటు అభివృద్ధి కొరకు సమైక్యాంధ్ర ఉద్యమంలో అనేక రకములైన పోరాటాలు చేసి చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో యాదమరి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రబ్బి అలియాస్ వెంకటేష్, యాదమరి మండల సింగల్ విండో సభ్యులు మహబూబ్ బాషా, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం గౌండర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవ అవార్డు అందుకున్న వంశీ యాదవ్

**ఏర్పేడు, మేజర్‌న్యూస్ :** ఏర్పేడు మండలం వికృతమాల గ్రామంలో ఉన్న శ్రీలక్ష్మి నరసింహ చారటబుల్ ట్రస్ట్ 3వ వార్షికోత్సవం సందర్భంగా తిరుపతి యూత్ హాస్టల్‌లో ఏర్పాటు చేశారు. స్వేచ్ఛ ఫౌండేషన్ ఫౌండర్ వంశీ యాదవ్ చేస్తున్న సేవలను గుర్తించి వంశీని ఘనంగా శాలువా మెమెంటోతో అభినందించారు. వెంకటలక్ష్మి శ్రీధర్ చేతులు మీదగా ఈ అవార్డు అందుకున్నారు ట్రస్ట్ ఫౌండేషన్ ఫౌండర్ శైలజ మాట్లాడుతూ.. స్వే చ్ఛ ఫౌండేషన్ వాళ్ళు చేస్తున్న సేవలు గర్వకారణమన్నారు. ఈ సంద ర్భంగా వంశీ మాట్లాడుతూ.. అంగవైకల్యం తనకే గాని తన సేవకి కాదు 50 వృద్ధులను వికలాంగులను కన్న తల్లిగా ఒక అక్కలా వాళ్ళని చూసుకు టుంది అన్న శ్రీలక్ష్మి నరసింహ చరటబుల్ ట్రస్ట్ ఫౌండర్ శైలజని మరియు ట్రస్ట్ సభ్యులకు 3వ వార్షికోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.

# కబడ్డిలో విజేతలుగా ఆత్మకూరు విద్యార్థులు




## విజేతలకు బహుమతీ ప్రధానం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని డాక్టర్ ఎస్ఆర్‌జె డిగ్రీకాలేజి ఆధ్వర్యంలో శ్రీధర్‌గార్డెన్స్ కళ్యాణమండపంలో శనివారం ప్రారంభమైన శ్రీ విక్రమసింహపురి విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల క్రీడాపోటీలు ఆదివారం ముగిశాయి. వర్షం కారణంగా ఎంతో వ్యయప్రయాసలతో పోటీలను కళ్యాణమండపంలో నిర్వహించగా ఉమ్మడిజిల్లా వ్యాప్తంగా అనేక కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. పోటీలను కాలేజి ప్రిన్సిపాల్ జి.వరకుమారి, ఆర్గనైజింగ్ కార్యదర్శి సిరిమామిళ్ళ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కనుమూరు సునీత ప్రారంబించిన విషయం తెల్సిందే. కబడ్డి, చెస్, టగ్‌ఆఫ్‌వార్ లలో పోటీలను నిర్వహించారు. ఆదివారం ముగింపుసభను ప్రిన్సిపాల్ వరకుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. కబడ్డిపోటీల్లో ఆత్మకూరు డాక్టర్ ఎస్ఆర్‌జె డిగ్రీకాలేజి జట్టు విన్నర్స్‌గా నిలిచారు. రన్నర్స్‌గా నెల్లూరు జెనెక్స్ కాలేజి జట్టు నిలిచింది. చెస్ పోటీల్లో సూళ్ళూరుపేట ప్రభుత్వ డిగ్రీకాలేజి జట్టు నిలువగా రన్నర్స్‌గా నెల్లూరు రావూస్‌డిగ్రీకాలేజి జట్టు నిలిచింది. వారందరికీ ప్రిన్సిపాల్ వరకుమారి, కాలేజి పిడి, టోర్నమెంట్స్ ఆర్గనైజింగ్ కార్యదర్శి సిరిమామిళ్ళ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బహుమతీ ప్రధానంగావించారు. యూనివర్శిటి పరిశీలకులు డాక్టర్ పి.ప్రసాద్‌రెడ్డి ప్రసంగిస్తూ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈపోటీల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. ఏటా క్రమం తప్పకుండా వివిద స్థాయి పోటీలను నిర్వహిస్తుండే ఆత్మకూరు డాక్టర్ ఎస్ఆర్‌జె డిగ్రీకాలేజి వారు ఈదపా వర్షం అయినా వ్యయప్రయాసలతో కళ్యాణ మండపంలో పోటీలను నిర్వహించడం హర్షదాయకం, అభినందనీయమన్నారు. విద్యార్థులు ఇలాంటి పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనాలని, ఆటలు, క్రీడలపట్ల ఆసక్తి చూపాలని ప్రసాద్‌రెడ్డి కోరారు. ఈకార్యక్రమంలో కాలేజి వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ టి.శ్రీనివాసులురెడ్డి, అధ్యాపకులు మధుసూధన్‌రెడ్డి, రమణయ్య, వెంగళరావు, సతీష్, రవీంద్ర, అంకమ్మ, సుప్రియ, వివిద కళాశాలల పి.డిలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు బార్ నిర్మాణం నిలుపుదల



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానికరంకు రోడ్‌లో ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన బార్లలో ఒక బారును స్థానిక పుల్లారెడ్డి నగర్ సమీపం సత్యనారాయణ గుడి విద్యాసంస్థలు ఉన్న ప్రాంతాల్లో ఈ బార్‌ను నిర్మించడం సరిగా లేదని అక్కడ ఉన్న ప్రజలు, విద్యా సంస్థ యజమానులు, బీజేపీ నాయకులతో సహా వ్యతిరేకించడం జరిగింది. వీటిపై ఉన్నత అధికారులకు వినతిపత్రం కూడా అందించారు. ఇక్కడ బార్ అనేది నిర్మిస్తే విద్యాసంస్థల విద్యార్థుల భవిష్యత్తు కూడా ప్రశ్నార్థకంగా మారుతుందని, అలాగే పవిత్రమైన దేవాలయం సత్యనారాయణ గుడి కూడా పక్కనే ఉండడం విశేషం. వీటన్నిటిని దృష్ట్యా కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ దృష్టిలో పెట్టుకొని ఈ నిర్మాణాన్ని నిలుపుదల చేశారు.

# విజన్ ఉన్న నాయకుడు మంత్రి నారాయణ

- మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ
- ఉచిత కుట్టుమిషన్ల కేంద్రాన్ని తనిఖీ చేసిన అనురాధ
- మహిళలకు ఆర్థిక స్వావలంబన, సాధికారితకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందంటూ వెల్లడి
- థాంక్యూ సీఎం సార్.. నారాయణ సార్ అంటూ అభివాదాలు
- కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన మహిళలు



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** మహిళలకు ఆర్థిక స్వావలంబన, సాధికారితకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నదని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ తెలిపారు.రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు నెల్లూరు నగరంలోని తడికల బజారులోని కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన మహిళల ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఆదివారం మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్లపాక అనురాధ అకస్మికంగా పరిశీలించారు. ఈ కార్యక్రమానికి చేసిన అనురాధను మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం కుట్టు శిక్షణ పొందుతున్న మహిళలతో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అనురాధ సమావేశమయ్యారు. శిక్షణ అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. మిషన్ పై వారు కుట్టిన వస్త్రాలను పరిశీలించి మెచ్చుకున్నారు. అందరికీ ఆల్ ది బెస్ట్ చెప్పారు. అనంతరం కుట్టు శిక్షణ పొందుతున్న మహిళలతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు నెలల కిందట ప్రారంభించిన కుట్టుమిషన్ శిక్షణా కేంద్రాలు సత్ఫలితాలిస్తున్నాయన్నారు. కుట్టు మిషన్ శిక్షణ మూడు నెలలు పూర్తి చేసుకున్న మహిళలకు ప్రభుత్వం కుట్టు మిషన్లను పంపిణీ చేస్తుందని చెప్పారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఉపయోగపడుతుందని తెలియజేశారు.శిక్షణ నేర్చుకుంటున్నా మహిళలతో ఆమె ఫోటో దిగి, అందరితో ఎంతో ఆప్యాయంగా మాట్లాడుతూ వారిలో కలిసిపోయారు. అనంతరం థాంక్యూ సీఎం సార్.. థాంక్యూ నారాయణ సార్ అంటూ స్లోగన్స్ చేస్తూ.. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మంత్రి నారాయణ విజన్ ఉన్న నాయకుడని మహిళలు తెలిపారు. మహిళలకు కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నందుకు మంత్రి నారాయణ కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసెండిట్ బాబు, క్లస్టర్ ఇన్‌చార్జ్ హేమంత్, యూనిట్ ఇన్‌చార్జులు, బూత్ కన్వీనర్లు, టీడీపీ ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన యువత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి




**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** గిరిపుత్ర ఫౌండేషన్ యానాది హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉపాధి కల్పన అవకాశాలపై అవగాహన సదస్సు నగరంలోని బివి నగర్‌లోని గిరిజన భవన్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అమెరికా లోని ఫాల్కన్ సిటీ మాజీ డిప్యూటీ మేయర్, ప్రస్తుత ఎడ్యుకేషన్ బోర్డు ట్రస్టీ చలంచర్ల ఏడుకొండలు పాల్గొన్నారు. ముందుగా ఆయనకు గిరిపుత్ర ఫౌండేషన్ ఫౌండర్ స్రవంతిజయవర్ధన్ ఆధ్వర్యంలో పూలమాల వేసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సభను ఉద్దేశించి స్రవంతిజయవర్ధన్, పోట్లూరి శ్రీనివాసులు మాట్లాడుతూ.. గిరిజన యువత విద్య, క్రీడలు, రాజకీయం లాంటి అన్ని రంగాల్లో ముందుకు రావాలని ఇలాంటి మంచి కార్యక్రమాలను గిరిజన యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గిరిజనులు గొప్ప మహానుభావులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని, ఫాల్కన్ సిటీ మాజీ డిప్యూటీ మేయర్ చలంచర్ల ఏడుకొండలుని స్ఫూర్తిగా తీసుకొని గిరిజన యువత తమ జీవితాలను మెరుగుపరచుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో యాకసిరి వెంకటేశ్వర్లు, బాపట్ల వేంకటపతి, పలు వురు నాయకులు పాల్గొన్నారు.

# నేటి నుండి శరన్నవరాత్రులు ప్రారంభం

- అంగరంగ వైభవంగా దేవీ శరన్నవరాత్రులు
- మొదటి రోజు శ్రీ చంఢీ అలంకారంలో శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారు
- ఈ సంవత్సరం 11 రోజులు పాటు నవరాత్రి ఉత్సవాలు
- విద్యుత్ దీప కాంతులతో కళకళలాడుతున్న ఆలయాలు




**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు దుర్గామిట్టలో వెలసిన శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం 51వ శ్రీదేవి శరన్నవ రాత్రి మహోత్సవాలు స్వస్తిశ్రీ చాంద్రమానేన విశ్వావసునామ సంవత్సర ఆశ్వయుజ శుద్ధ పాఢ్యమి 22వ తేదీ సోమవారం నుండి ఆశ్వయుజ శుద్ధ దశమి అక్టోబర్ 2వ తేదీ గురువారం వరకు కంచి కామకోటి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వాములవారి దివ్య ఆశీస్సులతో అత్యంత వైభవంగా జరుగును అని ఆలయ కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి తెలిపారు. ప్రతి రోజు ఉదయం 7 గంటలకు నవావరణం, అష్టోత్తరం, శ్రీదేవి ఖడ్గమాల పూజ, సహస్రనామ పూజలు జరుగును అని తెలిపారు. సెప్టెంబర్ 22వ తేది సోమవారం ఉదయం ఆశ్వయుజ శుద్ధపాడ్యమి ఉత్తరా నక్షత్రయుక్త కన్యాలగ్న పుష్కరాంశం నందు ఉదయం 5.30 గంటల నుండి 7.38 నిమిషాల లోగా చంఢీ కలశస్థాపన జరుగునని ఆలయ అధికారులు తెలిపారు.

▶▶ మూలాపేటలోని శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర ఆలయం, జొన్నవాడ శ్రీ మల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానంలో సోమవారం ఉదయం నవరాత్రుల కలశ స్థాపన జరుగుతుంది. నేడు శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి అలంకారంలో శ్రీ ఇరుకళల పరమేశ్వరి దేవి దర్శనం.

▶▶ తిథివృద్ధి చెందడం వల్ల సాధారణంగా నవరాత్రులు అంటే తొమ్మిది రాత్రులు, పది రోజులు జరుగుతాయి. అయితే, ఈ సంవత్సరం (2025) దేవి నవరాత్రులు తొమ్మిది రోజులకు బదులుగా, విజయదశమి పండుగతో కలిపి మొత్తం 11రోజులు జరుగుతాయి. దీనికి ప్రధాన కారణం “తిథి వృద్ధి” చెందడమే. ప్రతి కొన్ని సంవత్సరాలకు ఒకసారి తిథి వృద్ధి చెందుతుంది, ఈ సందర్భంలో దేవి నవరాత్రులు 11 రోజుల పాటు నిర్వహించబడతాయి. ఇంతకు ముందు 2016లో కూడా ఇలాగే 11 రోజుల పాటు శరన్నవరాత్రులు జరిగాయి.

